క్లుప్తంగా

స్కాన్ లర్నింగ్ పుస్తకాల పంపిణీ

కల్వకుర్తిరూరల్: మండలంలోని తాండ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకు స్కాన్ అండ్ లర్నింగ్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. సోమవారం ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జహంగీర్, మాజీ ఉప సర్పంచ్ అల్లాజీ, వార్డు సభ్యులు వెంకటయ్య, బండి సుదర్శన్, ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు శేఖర్, హసన్ తదితరులు పాల్గొన్నారు.

బ్యూటీ కేర్ అండ్ మిషనరీ శిక్షణ ప్రారంభం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని సత్యసాయి బాబా మందిర ఆవరణలో 45 రోజుల పాటు నిర్వహించే బ్యూటీ కేర్ అండ్ మిషనరీ శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు గుబ్బ శంకరయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జ్ కృష్ణకుమార్, స్టేట్‌యూత్ కోఆర్డినేటర్ నాగజ్యోతి, సమితి కన్వీనర్ లక్ష్మణ్‌బాబు, మహిళా సేవాదళ్ ఇన్‌చార్జ్ సువర్ణ, జిల్లా మహిళా యూత్ కోఆర్డినేటర్ అనితతో పాటు దుబ్బ ఈశ్వరయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్పంచ్‌ల పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామయ్యతో పాటు ఎంపీఓ భరత్, పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌లను సన్మానించారు. అనంతరం సర్పంచ్‌లు మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో అన్నివిధాలా గ్రామాల అభివృద్ధికి కృషి చేశామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిట్టెమ్మ, సర్పంచ్‌లు ఎస్‌కే ఖాజా, గోపాల్, గోపినాయక్, తిరుపాటి నాగరాజు, సువర్ణమ్మ, లక్ష్మీదేవమ్మ , అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలకు ఎంపీకి ఆహ్వానం

కల్వకుర్తిరూరల్: మండలంలోని జీడిపల్లిలో నిర్వహించే ఖాజా బందేనవాజ్ షరీఫ్ ఉర్సు ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ సోమవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు రాములు, ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్‌లకు సర్పంచ్ కృష్ణయ్య ఆహ్వాన పత్రిక అందజేశారు. హైదరాబాద్‌లోని వారివారి కార్యాలయాలలో వారిని కలుసుకున్నారు. ఫిబ్రవరి 6,7,8 తేదీలలో ఉర్సు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

రెండు ద్విచక్రవాహనాలు చోరీ

నాగర్‌కర్నూల్ క్రైం: ద్విచక్రవాహనాలు చోరీకి గురైన ఘటన జిల్లా కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం తెల్కపల్లి మండలం కార్వంగ గ్రామానికి చెందిన కుర్మయ్య తన ద్విచక్రవాహనాన్ని జనరల్ ఆస్పత్రి ఆవరణలో నిలిపారు. అదేవిధంగా హౌజింగ్‌బోర్డు కాలనీలో మరో బైక్ చోరీకి గురైంది. ఘటనకు సంబంధించి ఎస్‌ఐ మహేందర్‌ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ప్రయాణికురాలి నగదు అప్పగింత

పెద్దకొత్తపల్లి: హైదరాబాద్ నుంచి శాంతమ్మ అనే మహిళ ఆర్టీసీ బస్సులో కొల్లాపూర్ వెళ్తోంది. మార్గమధ్యలో నాగర్‌కర్నూల్ బస్టాండ్‌లో మహిళ బస్సు దిగి మూత్రశాలకు వెళ్లింది. ఇంతలోనే బస్సు కదిలి వెళ్లడంతో బ్యాగ్‌లో రూ.25వేలు, దుస్తులు ఉన్నాయని కంట్రోలర్ దృష్టికి తీసుకెళ్లింది. ఈ విషయాన్ని పెద్దకొత్తపల్లి కంట్రోలర్ నిరంజన్‌కు ఫోన్‌చేసి సమాచారం ఇచ్చారు. బాధితురాలికి పెద్దకొత్తపల్లిలో నగదుతో పాటు దుస్తులను కంట్రోలర్ అప్పగించారు.

సైన్స్‌ఫెయిర్‌లో ప్రతిభ

తెలకపల్లి: మండల కేంద్రంలోని కేకేరెడ్డి పాఠశాలకు చెందిన సాయిసాత్విక్, రోహిత్‌తేజలు సోమవారం దక్షిణ భారతదేశ శాస్త్ర సాంకేతిక, గణిత, వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారు. విజయవాడలో నిర్వహిస్తున్న ఈ పోటీలలో విద్యార్థులు చేసిన ప్రయోగం బహుళార్థసాధక వ్యవసాయ పరికరం తయారు చేసి ప్రదర్శించారు. సైన్స్‌ఫెయిర్‌లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి అభినందించారు.

ఉపాధి పనుల పరిశీలన



తాడూరు: మండలంలోని పోలుమూరు, అల్లాపూర్ గ్రామాల్లో ఉపాధి పనులను సోమవారం ఎంపీడీఓ గంగమోహన్ పరిశీలించారు. ఉపాధి హామీ పథకం ద్వార కూరగాయల సాగు, ఆకుకూరల సాగు, మొక్కలు నాటేందుకు తీసిన గుంతలు, నర్సరీల నిర్వహణ, వివిధ అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



వెల్దండలో సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ: గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజయ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, విద్య, వ్యవసాయం సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో అవసరమైన స్తంభాలు, విద్యుత్ తీగలు సమకూర్చాలన్నారు. అసంపూర్తి ఉన్న కేఎల్ఐ కాల్వ నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం సర్పంచ్‌ల పదవీకాలం ఈ నెల చివరితో ముగియనుండటంతో వారిని సన్మానించారు. అదేవిధంగా మండలంలోని చెర్కూర్‌లో రైతు వేదిక, పల్లె దవాఖానాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శాంతి, జెడ్పీటీసీ విజితారెడ్డి, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ సునీత, సూపరింటెండెంట్ మోహన్‌లాల్, సీనియర్ అసిస్టెంట్ రేవంత్ రెడ్డి, ఎంపీటీసీలు, అధికారులు, జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, సర్పంచ్ రేవతి, ఎంపీపీ విజయ, మోతీలాల్‌నాయక్, సర్పంచులు పత్యానాయక్, భీరయ్య, రామకృష్ణ, ఉన్నారు.

నియోజకవర్గ రూపురేఖలు మారుస్తాం

కల్వకుర్తిరూరల్: నియోజకవర్గ రూపురేఖలు మారుస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని జంగారెడ్డిపల్లిలో సీసీ రోడ్లు, వైకుంఠధామం, సెరిగేషన్ షెడ్లను ఆయన ప్రారంభించారు. సర్పంచ్ స్వప్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్, వెంకటాపూర్ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, ఎంపీడీఓ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సోదరి దంపతులను సన్మానం

సీఎం రేవంత్‌రెడ్డి సోదరి సుమతమ్మ, ఆమె భర్త అల్వాల్ రెడ్డిలను మండలంలోని జంగారెడ్డిపల్లిలో ఎమ్మెల్యే కసిరెడ్డి శాలువాతో సన్మానించారు.

కల్వకుర్తి టౌన్: పట్టణంతో పాటుగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన 49 మందికి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే నారాయణరెడ్డి అందజేశారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బల్మూర్: అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీపీ అరుణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. సమావేశాలకు గైర్హాజరు అయ్యే అధికారుల వివరాలను కలెక్టర్‌కు నివేదించాలని ఎంపీడీఓ దేవన్నకు సూచించారు. జిన్‌కుంట, తుమ్మెన్‌పేట చెరువుల తూంల మరమ్మతు చేపట్టాలని సర్పంచ్‌లు కృష్ణయ్య, తిరుపతిరావు సభ దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్, తాగునీరు, ఈజీఎస్ శాఖల అధికారుల పనితీరుపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండిపడ్డారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో తూర్పుజాతి పశుసంపద అభివృద్ధి కేంద్రం త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు.

సర్పంచ్‌లు శ్రీనువాసులు, దేశ్యానాయక్, ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మి, ఏపీసీఎస్ చైర్మన్ నర్సయ్య, తహసీల్దార్ సలీమొద్దిన్, ఎంపీడీఓ దేవన్న, వైస్ ఎంపీపీ నారాయణ ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం

సర్పంచ్‌ల పదవీకాలం ముగియనుండటంతో స్థానిక ఐకేపీ భవనంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లను అధికారులతో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ సన్మానించారు. ఏపీఎం చిట్టెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల పదవీకాలం పెంచాలని తీర్మానం



మాట్లాడుతున్న ఎంపీఓ శ్రావణ్‌కుమార్

కోడేరు: గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తుండటంతో మరో ఆరు నెలల పాటు ప్రభుత్వం పెంచాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండ వెంకటరాధ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెలతో సర్పంచ్‌ల కాల పరిమితి ముగుస్తుందని చేసిన పనులకు బిల్లులు అందలేదని సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాలకు వెళ్లే రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆర్‌అండ్‌బీ ఏఈ రవికుమార్‌పై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమ్మిది శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు. వైస్ ఎంపీపీ కొత్త శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ బాలచంద్రసృజన, ఎంపీఓ శ్రావణ్‌కుమార్, వ్యవసాయాధికారి శ్రీరాం, పశువైద్యాధికారి డాక్టర్ భానుకిరణ్, ఐకేపీ ఏపీఎం పార్వతమ్మ, ఎత్తం, కోడేరు, పస్పుల ఎంపీటీసీలు శ్రీనివాస్‌రావు, నర్సింహ్మా, బాలయ్య, సర్పంచ్ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుతో అధిక దిగుబడులు



కందనూలు: ఆయిల్‌పాం సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని నాబర్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ మేనేజర్ అఖిల్, జిల్లా ఉద్యానం, పట్టు పరిశ్రమ అధికారి సురేష్ అన్నారు. సోమవారం బిజినేపల్లి మండలం కారుకొండలో సాగుచేసిన ఆయిల్‌పాం తోటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

మత రాజకీయాలను వ్యతిరేకించాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: కేంద్రం ప్రభుత్వం మత రాజకీయాలను వ్యతిరేకించాలని భవిష్యత్‌లో బీజేపీ ఓటమే లక్ష్యంగా పనిచేద్దామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. సోమవారం సీపీఎం జిల్లా కమిటీ సమావేశాన్ని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్, కందికొండ గీత, ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, బాల్‌రెడ్డి, మల్లేష్, ఈశ్వర్, శివవర్మ, నర్సింహా, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



పెద్దకొత్తపల్లి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చంద్రకల్‌లో సోమవారం రాత్రి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని కాంగ్రెస్ నాయకుడు సీఆర్ జగదీశ్వర్‌రావుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఉత్తమ రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాశారని కొనియాడారు. సర్పంచ్ బాల నర్సింహా, ఎంపీటీసీ సభ్యురాలు ఇందిర, బండి నర్సింహా, బండి రవి, రమేష్‌రెడ్డి, నర్సింహా, తుపాకుల వెంకటేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలు ఆదర్శం



నాగర్‌కర్నూల్ క్రైం: రెడ్ క్రాస్ సేవలు ఆదర్శమని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బ్లడ్ బ్యాంక్ భవన పనులను సోమవారం ఎమ్మెల్యే పరిశీలించారు. జిల్లాలో రక్తం కొరత లేకుండా చూడాలని, సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృత పరచాలని సూచించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీధర్, యూత్ రెడ్‌క్రాస్ కన్వీనర్ డి.కుమార్, బ్లడ్ డొనేషన్ కన్వీనర్ రాజ్ కుమార్, రెడ్ క్రాస్ సభ్యులు కృష్ణారావు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండలంలోని పెద్దూరు గ్రామానికి చెందిన కసిరెడ్డి దామోదర్‌రెడ్డి (86) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి పెద్దూరు గ్రామాన్ని సందర్శించి మాజీ సర్పంచ్ కసిరెడ్డి దామోదర్‌రెడ్డికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, రాముడు, బాలగౌడ్, శేఖర్‌రెడ్డి, రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

ఆర్‌ఓకు వినతి

కొల్లాపూర్ రూరల్: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎన్మన్‌బెట్లలో అదనంగా మరో పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన బీఎస్పీ నాయకులు సోమవారం సీనియర్ అసిస్టెంట్ గోవిందరెడ్డికి వినతిపత్రం అందజేశారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు బాలకృష్ణ, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు

కొల్లాపూర్: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మహబూబ్‌నగర్ ఎస్‌వీఎస్ ఆస్పత్రికి చెందిన వైద్యులు 200 మందికి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను అందజేశారు. శిబిరంలో 15 మంది రక్తదానం చేశారు. శిబిరాన్ని వాసవీక్లబ్ జోనల్ చైర్మన్ చిత్తనూరు శ్రీదేవి పర్యవేక్షించారు. గుడిపాటి రాధిక, హారిక, విజయలక్ష్మి, యాయి జయశ్రీ, ఆకుతోట కుసుమ, సోమిశెట్టి నిర్మల, పెండ్యాల శాంతి తదితరులు పాల్గొన్నారు.

భ్రమరాంబిక ఆలయాన్ని ఆధునీకరించాలి

మన్ననూర్: చెంచుల ఆరాధ్యదైవం భౌరాపూర్ భ్రమరాంబిక ఆలయాన్ని ఆధునీకరించాలని చెంచు నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అమ్రాబాద్ మండల నాయకుడు చిర్ర రాములు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నల్లమల లోతట్టు ప్రాంతంలో వెలసిన ఆలయాన్ని ఆయన సందర్శించారు. మరుగుదొడ్లు, నీటి వసతి కల్పించాలన్నారు. అదే విధంగా చెరువు కట్టపై భాగంలో ఉన్న వీరభద్రునికి గుడి నిర్మించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు సర్యానాయక్, గురువయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో ఆస్పత్రి

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని సీహెచ్‌సీలో ఆదివారం రాత్రి సమయంలో కరెంటు లేక రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. సుమారు 40 నిమిషాల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కనీసం జనరేటర్‌ను కూడా వినియోగించలేదు. కరెంటు లేని సమయంలో రోగుల బంధువుల వద్ద ఉన్న సెల్‌ఫోన్ల టార్చ్‌లను వేసుకొని కాలం గడిపారు. ఆస్పత్రిలో ఇన్‌పేషెంట్లుగా బాలింతలు ఉన్నారు. జనరేటర్‌ను వినియోగించపోయినా రికార్డులలో మాత్రం జనరేటర్‌ను ఆన్‌చేసినట్లుగా, డీజిల్ లెక్కలు రాస్తున్నారని పలువురు ఆరోపించారు. ఇప్పటికైనా ఆస్పత్రిలో జనరేటర్‌ను ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

జూనియర్ అసిస్టెంట్‌కు వినతి

కోడేరు: మండలంలోని ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ్మా ఆధ్వర్యంలో జూనియర్ అసిస్టెంట్ జమ్ములయ్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శివయ్య, రవి, రాములు, శ్రీను, వెంకటస్వామి, నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

చెక్ అందజేత



కొల్లాపూర్ రూరల్: మండలంలోని ఎల్లూరులో బీఆర్ఎస్ కార్యకర్త వాసిమునీషకు పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల ప్రమాదబీమా చెక్కును సోమవారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అందజేశారు. అనంతరం మండలంలోని సింగోటంలో ఇటీవల మరణించిన కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులను, ఇటీవల ఇళ్లలో చోరీ అయిన కుటుంబాలను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో ఎల్లూరు బీఆర్ఎస్ నాయకులు బండి రాముడు, శేఖర్ శెట్టి, చింతకుంట శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

‘ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు కృషి



నాగర్‌కర్నూల్ క్రైం: ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే వైద్య సిబ్బంది ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు కృషి చేయాలని డీఎంహెచ్‌ఓ డా.సుధాకర్ లాల్ అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ల 2024 నూతన క్యాలెండర్‌ను సోమవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయ సమావేశ హాల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ ల్యాబ్ టెక్నీషియన్లు వ్యాధి నిర్ధారణలో జిల్లా ప్రజలకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్, జిల్లా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షుడు కళ్యాణ్ కృష్ణారావు, ల్యాబ్ టెక్నీషియన్ కమిటీ సలహాదారులు లక్ష్మీనరసింహగౌడ్, కొండలయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, నారాయణ, బుచ్చయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ ఆగం

మన్ననూర్: గత బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఆగమైందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం అధికార ప్రతినిధి పెర్ముల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక ఓం చౌరస్తాలో పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్‌తో ఆయన అనుచరులు ఇంకా నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిని కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడనే వ్యాఖ్యలు బీఆర్‌ఎస్ నాయకుల అహంకారానికి నిదర్శనమన్నారు. వెంటనే సీఎంకు క్షమాపణ చెప్పాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉంటే రూ: 670 కోట్ల అప్పులు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సమావేశంలో ఎంపీటీసీ రహీం, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ నాయకులు సత్యనారాయణ, హన్మంత్‌రెడ్డి, వెంకటయ్య ఉన్నారు.

అడ్వయిజరీ కమిటీ మెంబర్‌గా ఇమ్రాన్



కొల్లాపూర్: సెంట్రల్ టెలికాం బోర్డు అడ్వయిజరీ కమిటీ మెంబర్‌గా పట్టణానికి చెందిన ఎండీ ఇమ్రాన్ నియామకం అయ్యారు. ఈ మేరకు సోమవారం ఆయనకు నియామకపు ఉత్తర్వులు అందాయి. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చెంచుల ధర్నా



మన్ననూర్: స్థానికంగా ఏర్పాటు చేసిన ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి (పీఓ) అందుబాటులో ఉండాలని అచ్చంపేట మండల పుల్లతీగల బండ ఆదివాసి చెంచు పెద్దిరాజు డిమాండ్ చేశారు. సోమవారం తమ సమస్యలను విన్నవించుకోవడం కోసం వివిధ చెంచు పెంటల నుంచి ఐటీడీఏ కార్యాలయానికి వస్తే ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయని చెంచులు ఆరోపించారు. దీంతో శాయిన్‌పేట్, పిల్లిగుండ్ల, మల్లాపూర్, బిల్లకల్, భౌరాపూర్, రాంపూర్, మేడిమల్కల, సంగిడి గుండాలు, మల్లాపూర్, ఎర్రపెంట, పదర గ్రామాలు, పెంటల నుంచి సమస్యలతో వచ్చిన చెంచులు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. వారంలో రెండు రోజులు మన్ననూర్ ఐటీడీఏ హెడ్‌క్వార్టర్‌లో చెంచులకు అందుబాటులో పీఓ ఉండాలని కోరారు. నల్లమలలోని అప్పాపూర్ గ్రామ పంచాయతీ, సుమారు 11 చెంచు పెంటలు లింగాల మండలం పరిధిలో ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో చెంచులు శంకరయ్య, గురువయ్య, ఆంజనేయులు, నిమ్మల గురువయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు నిల్

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒక్క ఫిర్యాదు కూడా రాలేదని తహసీల్దార్ తబితారాణి పేర్కొన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి నరేందర్, ఐకేపీ ఏపీఎం సైదులు, ఏఈఓ మంజుల, ఎంపీడీఓ ఆఫీస్ సూపరింటెండెంట్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బిపాషా పాల్గొన్నారు.

సింగిల్ విండో అధికారుల నివాళి

తెలకపల్లి: మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో గతంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడిగా, మాజీ డీసీసీబీ డైరెక్టర్‌గా సేవలందించిన కసిరెడ్డి దామోదర్‌రెడ్డి మృతిపై సింగిల్‌విండో అధికారులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సీఈఓ ధర్మవీర్, మాజీ సీఈఓ రాజశేఖర్, సింగిల్ విండో సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి



నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కోర్టులో పనిచేస్తున్న న్యాయవాది రామకృష్ణ యాదవ్‌పై దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. దాడిలో న్యాయవాది చేయి విరిగిందని వివరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్తే సీఐ, ఎస్‌ఐలు న్యాయవాద వృత్తిని కించపరుస్తు అవమాన కరచారని పేర్కొనారు. బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ స్వామి నాథ్, బార్ అసోసియేషన్ సెక్రటరీ పర్వత్‌రెడ్డి, న్యాయవాదులు రాజశేఖర్, రాదాకృష్ణ, బాబుపియర్స్ ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



తాడూరు: పరిసరాలల పరిశుభ్రతతో ఆరోగ్యం కలుగుతుందని కేవీకే ఆధ్వర్యంలో రావేఫ్ విద్యార్థినులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని యత్మతాపూర్‌లో గ్రామస్తులకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. అదే విధంగా వ్యవసాయ పరంగా వస్తున్న మార్పులను పాటించి పంటలను సాగుచేయాలని సూచించారు. అధునాతనంగా వస్తున్న మార్పులతో పాటు పంటల మార్పిడి పాటించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు ఎలా సాధించాలనే వివిధ అంశాలపై విద్యార్థినులు అవగాహన కల్పించినట్లు సర్పంచ్ కుర్మయ్య తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థినులు ప్రవళిక, రమ్య, నివేదిత, సానియా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలి

లింగాల: అచ్చంపేట ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని యువజన కాంగ్రెస్ నాయకులు రఘుపతిరాథోడ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు మంత్రిగా అవకాశం కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో విష్ణు, రమేష్, బాలనారాయణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా లింగయ్యయాదవ్



అమ్రాబాద్: మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బత్తుల లింగయ్యయాదవ్ సమాచార హక్కు పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం ఆల్‌ఇండియా సమాచార హక్కుచట్టం అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్‌ముదిరాజ్ నియామక పత్రాన్ని అందించారు.

ఆశించిన స్థాయిలో వేరుశనగ దిగుబడులు



లింగాల: మండలంలోని ఆయా గ్రామాల రైతులు యాసంగిలో సాగు చేసిన వేరుశనగ పంట దిగుబడులు ఆశించిన స్థాయిలో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి తెలిపారు. సోమవారం లింగాల శివారులోని ఓ రైతు వ్యవసాయ పొలంలో ఆరబోసిన వేరుశనగ ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. పంటలో మోతాదుగా జిప్సం వాడకంతో దిగుబడులు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎకరాకు 12 నుంచి 15 క్వింటాళ్ల దిగుబడులు రావడం గొప్ప విషయమన్నారు. నేల స్వభావం, నీటి లభ్యతను బట్టి పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ సురేంద్రరెడ్డి, రైతు ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ

చారకొండ: గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఎంపీడీఓ వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామాల్లో నర్సరీల్లో ఉన్న మొక్కలను జాగ్రత్తగా పెంచాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి గణేష్, తదితరులు ఉన్నారు.

చెకుముకి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



కొల్లాపూర్/తెలకపల్లి/పెద్దకొత్తపల్లి/వెల్దండ: కొల్లాపూర్, తెలకపల్లి, పెద్దకొత్తపల్లిలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో పలువురు విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కొల్లాపూర్‌లో స్కాలర్స్ పాఠశాల విద్యార్థులు పృథ్వీరాజ్, మేఘన, రిత్విక్, తెలకపల్లిలో ఆలేరు ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు మీడియం విద్యార్థులు, తెలకపల్లి కేకేరెడ్డి పాఠశాల ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ఆయా పాఠశాలలో హెచ్‌ఎంలు తెలిపారు. అదేవిధంగా పెద్దకొత్తపల్లి మొదటి స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముష్టిపల్లి విద్యార్థులు, రెండవ స్థానంలో వెన్నచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు. వెల్దండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు చెక్‌ముకి టాలెంట్ టెస్టుకు హాజరయ్యారు.

ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల నిరసన

నాగర్‌కర్నూల్‌రూరల్: పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంవత్సర కాలంగా వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలకు సంబంధించిన మెస్‌బిల్లులను ఇప్పటి వరకు చెల్లించలేదని దాదాపు రూ.6300 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌లకు సంబంధించి రూ.7200 కోట్లు విడుదల చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ ఉదయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘం నాయకులు కార్తీక్, రామకృష్ణ,రవి, వినయ్, చందు, అభి తదితరులు పాల్గొన్నారు.